



జాఫర్‌పల్లిలోని మిషన్‌భగీరథ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న శ్రీధర్

తాగునీటి సమస్య రానీయొద్దు

» పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్

పరిగి/పూడూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో రోడ్లు, నీటి సమస్యలు తలెత్తనీయకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ సూచించారు. పరిగి మండలం జాఫర్‌పల్లిలోని మిషన్‌భగీరథ ప్లాంట్‌ను ఆయన శుక్రవారం పరిశీలించారు. అనంతరం రావులపల్లి గ్రామాన్ని సందర్శించి ఖుదావంద్‌పూర్ గేట్ నుంచి రావులపల్లి వరకు రూ.1.85 కోట్ల నిధులతో చేపట్టిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులను వెంటనే చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, నీటి సరఫరా పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సుధీర్, పీఆర్ ఈఎన్‌సీ కృపాకర్‌రెడ్డి, మిషన్‌భగీరథ ఈఎన్‌సీ కనకరత్నం, డీఆర్‌డీవో శ్రీనివాస్, డీపీవో జయసుధ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పూడూరు మండలం వికారాబాద్-చేవెళ్ల-మిర్జాపూర్ వెళ్లే రోడ్డును ఆయన కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలన్నారు.

సర్వే విభాగం ఉత్తమ ఉద్యోగిగా ఈశ్వరయ్య



ప్రశంసా పత్రం అందుకుంటున్న ఈశ్వరయ్య

కులకచర్ల, జూన్ 27(ఆంధ్రజ్యోతి): జిల్లా ఉత్తమ చైన్‌మన్(సర్వే విభాగం) ఉద్యోగిగా కులకచర్ల తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగి ఈశ్వరయ్య ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయనకు తహసీల్దార్ మనోహరచక్రవర్తి శుక్రవారం ప్రశంసా పత్రం అందించారు. ప్రజలకు సేవలు అందించిన ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ఖాజ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మహిళలపై జరుగుతున్న వరుస దారుణాలు ఆందోళనను కలిగిస్తున్నాయి. రోజురోజుకూ పేట్రేగిపోతున్న మృగాళ్ల ఆగడాలకు హద్దు లేకుండా పోతోంది. మహిళలు, యువతులు ఒంటరిగా బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మద్యం, గంజాయి మత్తులో ఏం చేస్తున్నారో తెలియని దుస్థితి. చిన్న పిల్లలు, వృద్ధ మహిళలు అనే కనికరం లేకుండా కన్నుమిన్ను ఎరగకుండా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. పోక్సో లాంటి చట్టాలెన్ని తీసుకొచ్చినా భయం లేకుండా పోతోంది. షీ టీమ్స్, పెట్రోలింగ్ పోలీసులు గస్తీ కాస్తున్నా కామాంధులు దుశ్చర్యలకు అడ్డుకట్ట పడటం లేదు.



ఆగని అకృత్యాలు!

ఉమ్మడి జిల్లాలో పేట్రేగిపోతున్న మృగాళ్లు

- మద్యం, గంజాయి మత్తులో దారుణాలు
- చిన్న పిల్లలు, వృద్ధులపై అఘాయిత్యాలు
- రెండున్నరేళ్లలో 489 అత్యాచార కేసులు
- అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 221 కేసులు
- భయాందోళనలో ఆడపిల్లల తల్లిదండ్రులు

వికారాబాద్/మేడ్చల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మహిళలపై రోజురోజుకూ అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. చిన్నారుల నుంచి పండు ముసలి వాళ్లను సైతం మృగాళ్లు వదలడం లేదు. పగలు, రాత్రి తేడా లేకుండా మహిళలపై లైంగిక దాడులకు తెగబడుతున్నారు. పోలీసులు మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నా ఘోరాలు జరుగుతూనే ఉన్నాయి. షీటీమ్స్‌ను ఏర్పాటు చేసి పోకిరీల భరతం పడుతున్నా అరాచకాలు, అత్యాచారాలు ఆగడం లేదు. బయటకు వెళ్లిన మహిళలు, యువతులు సేఫ్‌గా ఇంటికి తిరిగి వస్తారనే నమ్మకం లేకుండా పోతోంది. ఎప్పుడు ఏం దుర్వార్త వినాల్సి వస్తోందో అని

మిగతా 7వ పేజీలో...



మత్తులో దారుణాలు

రాష్ట్రంలో వరుసగా చోటు చేసుకుంటున్న దారుణాలకు ప్రధానంగా మత్తే కారణమని తెలుస్తోంది. మద్యం, గంజాయి సేవించి మైకంలో దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. మద్యం, గంజాయి ఎక్కడపడితే అక్కడ సమయపాలన లేకుండా విచ్చలవిడిగా లభిస్తుంది. మత్తుకు బానిసలై దుండగులు పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తున్నారు.



గ్రామాలలో మద్యంతో పాటు గంజాయి విక్రయాలు కూడా జరుగుతున్నాయి. పోలీసులు తనిఖీలు చేపట్టినా వాటికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరిగిన దారుణాలు చూస్తే జనం దినమొక గండంగా కాలం గడుపుతున్నారు.

షీ టీం చేత అవగాహన కల్పిస్తున్నాం



గ్రామాల్లో అత్యాచారాల నిరోధానికి షీటీం బృందంచే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. గ్రామాలలో సీసీ కెమెరాలు లేకపోవడంతో చాలామంది దారుణాలకు ఒడిగడుతున్నారు. దీంతో దుండగులను సకాలంలో అరెస్టు చేయలేకపోతున్నాం, గ్రామాలలో మద్యం క్రయ విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం, గంజాయి క్రయ విక్రయాలు చేస్తున్న వారి వివరాలను సమాచారం ఇవ్వండి వారి పేరు గోప్యంగా ఉంచుతాం.

- కేపీవీ రాజు, ఏసీపీ ఇబ్రహీంపట్నం

ఉమ్మడి జిల్లాలో అత్యాచార కేసుల వివరాలు

జిల్లా	2022	2023	2024	2025	మొత్తం
రంగారెడ్డి	52	66	71	32	221
వికారాబాద్	62	55	76	20	213
మేడ్చల్	18	18	16	03	55

పది సప్లిమెంటరీ పరీక్షల్లో 58.17 శాతం ఉత్తీర్ణత

వికారాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో వికారాబాద్ జిల్లాలో 58.17 శాతం ఉత్తీర్ణత సాధించారు. వార్షిక పరీక్షల్లో మాదిరిగానే ఈ పరీక్షల్లోనూ బాలుర కంటే బాలికలే పైచేయి సాధించడం విశేషం. జిల్లాలో 4,640 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 2,699 మంది ఉత్తీర్ణులయ్యారు. 2,902 మంది బాలురు పరీక్షలకు హాజరవగా, వారిలో 1,563 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే 1,738 మంది బాలికలు హాజరైతే వారిలో 1,134 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. బాలురు 53.93 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 65.25 శాతం ఉత్తీర్ణత సాధించారు.

అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా బాపిరెడ్డి



కీసర, జూన్27(ఆంధ్రజ్యోతి): మేడ్చల్-మాల్కాజ్‌గిరి జిల్లా సీనియర్ సివిల్ కోర్టు అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా కీసరకు చెందిన వంగేటి బాపిరెడ్డి నియమాకమయ్యారు. కొంత కాలంగా బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించిన బాపిరెడ్డిని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు శుక్రవారం అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా నియమించింది.

బీసీ రిజర్వేషన్లు తేల్చాకే ఎన్నికలు నిర్వహించాలి



తాండూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పిస్తూ జీవో జారీ చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు కందుకూరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన తాండూరులో మీడియాతో మాట్లాడారు. హైకోర్టు తీర్పు రిజర్వేషన్ల పెంపునకు అడ్డంకి కాదని ఆయన అన్నారు. 73, 74వ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి6 ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్రానికి ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో బీజేపీ, బీఆర్ఎస్ పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు.



వ్యాధుల కాలం భద్రం!

- వర్షాకాలం ప్రబలుతున్న విష జ్వరాలు
- జిల్లాలో పెరుగుతున్న డెంగీ కేసులు
- గతేడాది 745 కేసులు నమోదు
- ఈ ఏడాది ఇప్పటి వరకు 64 కేసులు
- అప్రమత్తంగా ఉండాలంటున్న డాక్టర్లు

మేడ్చల్, జూన్ 27(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు, మురుగు కాల్వల్లో, రహదారుల పక్కన నిలుస్తున్న నీరు ఈగలు, దోమలకు ఆవాసంగా మారుతోంది. వీటికి తోడు వర్షాకాలంలో సహజంగా వచ్చే జలుబు, విషజ్వరాలు జడలు విప్పుతున్నాయి. వానాకాలంలో గాలిలో తేమశాతం ఎక్కువ ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లు, ఫంగస్, దోమలు వృద్ధి చెందడానికి అనువైన కాలం. ఈ సీజన్‌లో మనుషుల రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. దీంతో వ్యాధుల బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ప్రధానంగా డెంగీ చాపకింద నీరులా విస్తరిస్తోంది. గతేడాది జిల్లా వ్యాప్తంగా 745 డెంగీ కేసులు నమోదు కాగా ఈసారి ఇప్పటికే 64 కేసులు నమోదు కావడం గమనార్హం. వర్షాకాలంలో అత్యంత సాధారణ వచ్చే వ్యాధి డెంగీ, నీటి నిల్వ ప్రాంతాల్లో పెరిగే టైగర్ దోమ కారణంగా వ్యాపిస్తుంది. వీటిలో పులి ఏడెస్

మిగతా 8వ పేజీలో...

జాగ్రత్తలు తప్పనిసరి



వర్షాకాలంలో కీటక, నీటి జనిత వ్యాధులు ఎక్కువగా సోకే ప్రమాద ఉంది. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి. దోమల వృద్ధిని అరికట్టాలి. ఇళ్లలో దోమ తెరలు, లేపనాలు వాడాలి. నీటి గుంతల్లో కిరోసిన్ చల్లాలి. పరిసరాల్లో మురుగునీరు నిలవకుండా చూసుకోవాలి. కలుషిత ఆహారం, నీరు తీసుకోకూడదు. కాచి చల్లార్చిన నీటిని తాగాలి.

-ఉమాగౌరి, జిల్లా వైద్యాధికారి, మేడ్చల్

మైనర్లతో పనిచేయిస్తే చర్యలు తప్పవు

» అదనపు ఎస్పీ మురళీధర్

వికారాబాద్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): మైనర్లతో పని చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ మురళీధర్ హెచ్చరించారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో జులై 1 నుంచి ప్రారంభమయ్యే ఆపరేషన్ ముస్కాన్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించాలన్నారు. బాల్య వివాహాలు, భిక్షాటనలను అరికట్టేందుకు అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఏహెచ్‌టీయూ ఇన్‌చార్జి షేక్ అన్వర్ పాషా నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో చైల్డ్‌లైన్ అధికారి వెంకటేశం, ఎన్‌జీవో ప్రతినిధులు, ముస్కాన్ టీమ్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు ఎస్పీ మురళీధర్

రూ. 6 కోట్లతో తాగునీటి పనులకు శ్రీకారం

» శంకుస్థాపన చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్

వికారాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): అనంతగిరి కొండపై పర్యాటకులకు తాగునీటిని అందించేందుకు స్వదేశీ దర్శన్ ప్రాజెక్టులో భాగంగా నిర్వహిస్తున్న పనులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శంకుస్థాపన చేశారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని కడ్పర్ల గుట్టపై రూ.6 కోట్ల విలువైన పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, నాయకులు సుధాకర్‌రెడ్డి, చిగుళ్లపల్లి రమేశ్ మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ మండలం, పట్టణానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.



శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పక్కన కలెక్టర్ ప్రతీక్‌జైన్

మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలి

ఏరియా ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరమైన ఏర్పాట్లు చేసుకొని ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలన్నారు. మరమ్మతుల పురోగతిపై పంచాయతీ రాజ్ ఈఈ ఉమేశ్ కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శివారెడ్డిపేటలోని గోదాంను పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న గోదాంకు సంబంధించి మరమ్మతు పనులను పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్డీఏ శ్రీనివాస్, డాక్టర్ జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్



సరిహద్దులో కన్నడిగుల కబ్జా!

650 ఎకరాల తెలంగాణ అటవీ భూముల ఆక్రమణ

ఏటేటా పెరుగుతున్న అక్రమ సాగు

7

రూ.3.05 లక్షల రికవరీకి ఆదేశాలు

ఉమ్మడి జిల్లా డీసీసీబీ ఉపాధ్యక్షుడు రవీందర్‌గౌడ్

6

సర్వే చేశారు.. హద్దులు మరిచారు

» ఆందోళనలో రాంపల్లి దాయర రైతులు

మేడ్చల్, జూన్ 27(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పట్టా భూములు సర్వే చేసి నెలలు గడుస్తున్నా.. హద్దులు నిర్ణయించకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని రాంపల్లి దాయర రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ బాధిత రైతులు విలేకరులతో తమ గోడును వెల్లబోసుకున్నారు. కీసర మండలంలోని రాంపల్లి దాయర గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 617లో పది మంది రైతులకు 13.02 ఎకరాల పట్టా భూమి ఉంది. దాని పక్కనే సర్వే నంబరు 618లో 20.26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూములను సర్వే చేసి పట్టా, ప్రభుత్వ భూముల మధ్య హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ తహసీల్దార్, ఆర్డీవోలతో పాటు కలెక్టరేట్‌లో పలుమార్లు దరఖాస్తు చేసుకున్నారు. కాగా, సర్వేయర్ ఫిబ్రవరి 13న సర్వే చేసి హద్దులు నిర్ధారించగా, అప్పటి కీసర తహసీల్దార్ సర్వే సక్రమంగా జరుగలేదని హద్దులను తొలగించారన్నారు. తరువాత మార్చి 18న డీఐచేత మరోసారి సర్వే చేయించారు. కానీ హద్దులు నిర్ధారించలేదు. దీంతో అక్కడ రైతులు హద్దురాళ్లు పాతే ప్రయత్నం చేయగా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నాడంటూ రైతు కంసాని సుధాకర్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయించారని రైతులు ఆవేదన వ్యక్త చేశారు. కొన్ని నెలలుగా తాము ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగడంతో పాటు ప్రజావాణిలో ఇప్పటికి 6 సార్లు ఫిర్యాదు చేశామని ఇప్పటికీ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని వాపోయారు.

తాగునీటికి కటకట

» పంచాయతీని ముట్టడించిన గ్రామస్తులు



పంచాయతీ కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

మర్పల్లి, జూన్ 27(ఆంధ్రజ్యోతి): తాగునీరు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని కొత్లాపూరం గ్రామంలో బోరు మోటారు కాలిపోవడంతో నాలుగు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామసులుఛ నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం అదేని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోటార్ మరమ్మతుకు డబ్బులు లేవని అధికారులు చెబుతున్నారని గ్రామస్తులు వాపోయారు. దీంతో శుక్రవారం ఖాళీ బిందెలతో పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శిని చుట్టుముట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా బోరు మోటార్ పాడైతే గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి సొంత డబ్బులతో మరమ్మతు చేయించారన్నారు. బోరు మోటార్‌కు విద్యుత్ సరఫరా కావడంతో గ్రామానికి చెందిన ఓ బాలుడు ఇటీవల విద్యుత్ షాక్‌కు గురైన సంఘటన జరిగిందన్నారు. తాగునీటి సమస్యను అధికారులు పరిష్కరించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా...?

మీ కుటుంబ సభ్యులలో మీ బంధుమిత్రులలో మీ సహోద్యోగులలో ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా..? అయితే వారికి తీపి గుర్తుగా ఆంధ్రజ్యోతి ద్వారా అందించండి ఆత్మీయ శుభాకాంక్షలు



ఆంధ్రజ్యోతి

అందిస్తోంది సులువైన మార్గం ఉద్యోగవిరమణ ప్రకటనలకు

25% సిటీ /జిల్లా ప్రకటనకు డిస్కౌంట్

15% జోన్ ప్రకటనకు డిస్కౌంట్

రంగారెడ్డి జిల్లా : 99854 10120
వికారాబాద్ జిల్లా : 91776 43744
మేడ్చల్ జిల్లా : 99854 10906

ప్రతి ప్రకటనపై GST 5% వర్తిస్తుంది.

రూ.3.05 లక్షల రికవరీకి ఆదేశాలు

- 'ఉపాధి'లో అవకతవకలకు తావు లేదు
- ఉమ్మడి జిల్లా డీసీసీబీ ఉపాధ్యక్షుడు రవీందర్‌గౌడ్
- తాండూరులో 16వ సామాజిక తనిఖీ


సామాజిక తనిఖీలో వివరాలు తెలుసుకుంటున్న ఏపీడీ సరళ

తాండూరు రూరల్, జూన్ 27, (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరిగితే వెంటనే వాటిపై అధికారులు విచారణ జరిపి రికవరీ చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్ ఆదేశించారు. శుక్రవారం తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో తాండూరు మండల పరిధిలోని 33 గ్రామపంచాయతీలు, ఎనిమిది అనుబంధ గ్రామాల్లో ఉపాధి హామీకి సంబంధించి 16వ సామాజిక తనిఖీ బృందం ఉపాధి పనులపై సమగ్ర వివరాలు సేకరించింది. తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విశ్వప్రసాద్, ఏపీడీ సరళ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ ప్రతినిధి భార్గవి, అంబుడ్స్‌మెన్ రాములు ఆధ్వర్యంలో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు రూ.6 కోట్ల 42లక్షల 45వేల 76 కూలి చెల్లింపు, పనిముట్లు, ఇతర సామగ్రి కొనుగోలు, 763 పనులకు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అలాగే బినామీ పనులకు రూ.24వేల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో చేపట్టిన పనులపై 16 మంది డీఆర్పీలు వారంపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో నివేదికలు అందించారు. ఉపాధి పనుల్లో అవకతవలపై రూ.3లక్షల 5వేల 733 రికవరీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబంధించి అవినీతి అక్రమాలు జరగకుండా చూసుకోవాలన్నారు.

స్పందించని పంచాయతీరాజ్ ఏఈ

తాండూరు మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా 82 సీసీ రోడ్లకు గాను రూ.4కోట్ల 39 లక్షల 96వేలు ఖర్చు చేశారు. ఈ పనుల ఆడిట్‌కు సంబంధించి పంచాయతీరాజ్ నందిని సరిగా స్పందించలేదని ఎస్ఆర్‌పీ కొమరయ్య సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ ఈఈకి రెఫర్ చేస్తామని ఏపీడీ సరళ తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, స్టేట్ రిసోర్స్ పర్సన్ కొమరయ్య, ఏపీవో నరోత్తంరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు మల్లికార్జున్, భూపతి, డీఆర్పీలు రంజీత్‌కుమార్, వినోద్, నరేష్, బాలకృష్ణ, సంతోష్, భూమేశ్, సుధాకర్, నితిన్, నర్సింహులు, రజనీకాంత్, మహరాజ్, జ్ఞానేశ్వర్, రాకేశ్, వాసు, సమీర్, విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు బాలకృష్ణ, సత్యనారాయణరెడ్డి, పార్వతమ్మ, మల్లికార్జున్, ఉపాధి హామీ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను రక్షించాలి


మాట్లాడుతున్న సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జంగయ్య

మహేశ్వరం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మహేశ్వరం మండలంతోపాటు రంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాల్లో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ, భూదాన్ భూములను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆరోపించారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో సీపీఐ మండల మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు పర్యవేక్షణ లేక కబ్జాలకు గురవుతున్నాయన్నారు. ప్రభుత్వ భూములను కాపాడడంలో సంబంధిత రెవెన్యూ అధికారులతోపాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా విఫలమవుతోందన్నారు. ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు నిర్ణయించాలని కోరారు. అదేవిధంగా భూమి లేని పేదలకు భూములు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే సీపీఐ ఆధ్వర్యంలో భూపోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమ అనంతరం కందుకూరు, మహేశ్వరం మండలాల సీపీఐ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహేశ్వరం మండల కార్యదర్శిగా దేవేందర్‌గౌడ్, కందుకూరు మండల కార్యదర్శిగా రాజు ఎంపికయ్యారు. కార్యక్రమంలో నాయకులు దత్తునాయక్, రవీంద్రచారి, యాదయ్య పాల్గొన్నారు.

ముచ్చటగా మూడో'సారీ'

మళ్లీ చిరిగిన జాతీయ జెండా
పట్టించుకోని మున్సిపల్ అధికారులు



తాండూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీలో వృథా ఖర్చుకు అడ్డూఅదుపు లేకుండాపోతోంది. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన జాతీయ జెండా ముచ్చటగా మూడోసారి గాలిదుమారానికి చిరిగిపోయింది. దీంతో రాత్రికి రాత్రే అధికారులు జెండాను పైభాగం నుంచి తొలగించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 2న కొత్త జాతీయ జెండాను ఎగురవేశారు. అప్పటి నుంచి 23 రోజులు కూడా పూర్తికాకుండానే గాలి దుమారానికి జెండా చినిగిపోయింది. అప్పట్లో జెండా ఏర్పాటుకు రూ.24 లక్షలు ఖర్చు చేశారు. అయితే నిర్వహణ సరిగా లేక, జెండాలో నాణ్యత లేక తరుచూ జెండా చిరిగిపోతోందని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. మంచి కంపెనీకి టెండర్ ఇవ్వకుండా కమిషన్ ఇచ్చిన ఏజెన్సీకి టెండర్ అప్పగించడమే ఇందుకు కారణమని చర్చించుకుంటున్నారు. ఈ విషయంలో ఇంజినీరింగ్ విభాగం అధికారులతోపాటు పరివేక్షించాల్సిన కమిషనర్ సైతం నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మళ్లీ కొత్త జెండా ఎప్పుడు వస్తుందోనని చర్చ జరుగుతుంది. ఈ జెండా విషయంపై కొందరు ప్రజాప్రతినిధులు సీడీఎంఏకు ఫిర్యాదు చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

సీజనల్ వ్యాధులతో తస్మాత్ జాగ్రత్త

చౌదరిగూడ, జూన్ 27(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో సోకే సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ గౌతమ్‌చరణ్ ఆదేశించారు. శుక్రవారం కొందుర్గు మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మండల పరిధిలోని తుమ్మలపల్లిలో వన మహోత్సవంలో భాగంగా భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు ప్రవీణ్‌కుమార్, అనురాధ లక్ష్మీ, ఎంపీవో విజయ్‌కుమార్ పాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జయశ్రీ, టీఏలు వినోద్, లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

1.2 కిలోల గంజాయి పట్టివేత


మాట్లాడుతున్న డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

తాండూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తాండూరులో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకొని 1.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. తాండూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద సీఐ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా లాల్ మహమ్మద్ అనే వ్యక్తి నుంచి గంజాయిని పట్టుకున్నట్లు చెప్పారు. యాలాల మండలం రాస్నం గ్రామానికి చెందిన లాల్ మహమ్మద్ వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించామని, దీని విలువ సుమారు రూ.30 వేల వరకు ఉంటుందన్నారు. తనిఖీల్లో సీఐ సంతోష్‌కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ అంబర్యా, హెడ్ కానిస్టేబుల్ అంజద్, శివకుమార్, కానిస్టేబుల్ సాయప్ప, షబ్బీర్ పాల్గొన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీలకు తెలియజేయాలని డీఎస్పీ కోరారు.

ఇంట్లో గంజాయి పెంచుతున్న వ్యక్తి అరెస్టు

శంషాబాద్ రూరల్: ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్న వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన శుక్రవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై షేక్ సాదత్ అలీ తెలిపిన వివరాల ప్రకారం.. యూపీకి చెందిన తార్కేశ్వర్(55)కు మున్సిపల్ పరిధిలోని ఊట్‌పల్లిలోని సొంత ఇల్లు ఉంది. అందులో కొంతకాలంగా గంజాయి మొక్కలను పెంచుతున్నాడు. సమాచారం తెలుసుకున్న ఎస్సై సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. ఇంట్లో పెంచుతున్న మూడు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మూడు మొక్కల గంజాయి 372 గ్రాముల ఉందని, నిందితుడు ఎప్పటినుంచి గంజాయి మొక్కలు పెంచుతున్నాడు, ఎవరికి అమ్ముతున్నాడు, లేదా తన కోసమే పెంచుతున్నాడా? అనే కోణంలో విచారిస్తున్నారు. పట్టుకున్న గంజాయి విలువ దాదాపు రూ.1.07 లక్షలు ఉంటుందని, నిందితుడిని రిమాండ్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్
అమలు చేయాలి

బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ

చౌదరిగూడ, జూన్ 27(ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్య సమాజ్‌లో బీసీ సేన మహిళా మండల అధ్యక్షురాలు ప్యాట జయాశ్రీకాంత్ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు ఉన్నా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలన్నారు. అనంతరం జిల్లేడ్ చౌదరిగూడ మండల బీసీ సేన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ బీసీ సేన మండలాధ్యక్షుడిగా బోయ చెన్నయ్య, ఉపాధ్యక్షుడిగా దామోదర్, కోశాధికారిగా సంధ్య, ప్రచార కార్యదర్శిగా రెడ్డి శ్రీనులను ఎన్నుకున్నారు. బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల వెంకటేశ్, సుధాకర్, బాస వరలక్ష్మి, నరేష్, శ్రీనివాస్, సౌజన్య, మమత, జలజ, నరసింహా, వసంత పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యం


కాంగ్రెస్ నాయకులతో ఎంపీ డాక్టర్ మల్లు రవి

ఆమనగల్లు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు మండ్లి రాములు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం గురించి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు మండ్లి రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్, పట్టణ అధ్యక్షుడు మామయ్య, నాయకులు దుర్గారెడ్డి, కాలె మల్లయ్య, గాజుల శ్రీనివాస్, బద్ది వెంకటేశ్, ఖాదర్ ఖాద్రి, కృష్ణ నాయక్, శ్రీనునాయక్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు


చేవెళ్ల మండలం నాంచేరిలో అక్రమంగా నిర్మించిన ఇంటిని కూల్చివేస్తున్న సిబ్బంది

చేవెళ్ల, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ హెచ్చరించారు. చేవెళ్ల మండలంలోని నాంచేరి రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలను శుక్రవారం కూల్చివేసినట్లు తెలిపారు. సర్వే నంబర్ 56లోని ప్రభుత్వ స్థలం నుంచి 2.20 ఎకరాలను గతంలో ప్రభుత్వం పాఠశాలకు కేటాయించిందని వివరించారు. కాగా, అదే గ్రామానికి చెందిన ఏడుగురు ఆ స్థలాన్ని ఆక్రమించి అనుమతులు లేకుండా ఇళ్లు నిర్మిస్తుండగా రెవెన్యూ అధికారుల సహకారంతో కూల్చివేసినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

అజీజ్‌నగర్‌లో ఆక్రమణల తొలగింపు

మొయినాబాద్: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ గౌతమ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని అజీజ్‌నగర్ రెవెన్యూలోని సర్వే నంబర్ 177లో హైదారాబాద్- బీజాపూర్ హైవేకు ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమి రెండు ఎకరాలను కొందరు వ్యక్తులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. శుక్రవారం తహసీల్దార్ గౌతమ్‌కుమార్ ఆదేశాలతో గిర్దావార్ రాజేష్, రెవెన్యూ సిబ్బంది అక్కడకు వెళ్లి స్థానిక పోలీసుల సహకారంతో ఆ నిర్మాణాలు కూల్చివేశారు. పక్కనే ఉన్న మరో రెండెకరాల్లో సైతం ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేశారు. రెవెన్యూ సిబ్బంది భాస్కర్ ఉన్నారు.

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తాళ్లూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
అంజలి 70 ఎం.ఎం. - సికింద్రాబాద్ 11.15,2.15
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 6.30pm
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,6.20

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.30am	టి.ఎస్.ఆర్ మాల్ - కొంపల్లి 10.10,1.35
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.15,10.15	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.30,10.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.40pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.00,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00,3.50,8.15	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20,7.30
	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.20pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.35pm	సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30,10.35
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,8.15	రాధిక - కాప్రా 1.35pm
గలేరియా - పంజాగుట్ట 12.00,11.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.20,7.10
ఐకాన్ - హైటెక్‌సిటీ 4.25pm	
పివిఆర్ - ఎర్రమంజిల్ 12.00,8.15	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.45pm
పివిఆర్ - ముసారాంబాగ్ 12.00,5.15	సినిమాస్ - బాలానగర్ 4.45pm
ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 4.45pm	సినిమాస్ - చందానగర్ 1.35pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.20pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.45pm
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 4.50pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 3.00,8.15
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.00,5.20	స్కై మాల్ - సనత్‌నగర్ 4.00pm
జిఎస్ఎమ్ - మలక్‌పేట 11.00,7.40	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.30,4.30
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.30,8.00	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.30,9.30
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.50,8.00	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.45
మంజీరామాల్ - కూకట్‌పల్లి 7.45pm	టివోలి - సికింద్రాబాద్ 9.50,7.40
పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.10pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 1.30pm
మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,5.25	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.25,10.40
సుదా - శాలిబండ 1.30pm	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00,1.35,10.30

జూలై 4న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 ఎ/సి - ఆర్.సి.పురం	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC యాదగిరి - సంతోష్‌నగర్
SVC ఈశ్వర్ 70 ఎ/సి - అత్తాపూర్	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	సినీటౌన్ - మియాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	స్కైమాల్ - సనత్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	టి.ఎస్.ఆర్ - కొంపల్లి	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	షా షహెన్‌షా - చింతల్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
జిఎస్ఎమ్ - మలక్‌పేట	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట	BR హైటెక్ - మాదాపూర్
తాళ్లూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
సుష్మ /సంపూర్ణ- వనస్థలిపురం	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
రంగ/భుజంగ - జీడిమెట్ల	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్	శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	ముకుంద్ 70 - మేడ్చల్
వైజయంతి 70 ఎ/సి - నాచారం	మరియు
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్	మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

తారకరామ 70 - కాచిగూడ 2.15,9.00	అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	సూపర్ 70 - బాలాపూర్ 11.00,2.15,6.00,9.15
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00	శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	ముకుంద్ 70 - మేడ్చల్ 10.45,2.15,5.45,9.15

కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.30,6.15,9.45	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.00,2.30,6.00,9.30	మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 11.00,2.30,6.15,10.00
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 10.45,2.15,5.45,9.15	సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30	అంజలి 70 - సికింద్రాబాద్ 11.00,2.10,6.00,9.10
వైజయంతి 70 ఎ/సి - నాచారం 10.45,2.00,5.45,9.00	BR హైటెక్ - మాదాపూర్ 2.15,9.15	స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.30	శ్రీదేవి 70 - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్ 11.15,2.30,6.15,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.30,6.30,9.45	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 10.45,2.30,6.15,10.00	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 10.45,2.15,5.45,9.15
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.15	తాళ్లూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.30,6.00,9.30	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 10.30,2.15,6.00,9.30

GLOBAL CINEMAS RELEASE

సరిహద్దులో కన్నడిగుల కబ్జా!



- ఏటేటా పెరుగుతున్న అక్రమ సాగు
- అడ్డుకుంటున్న ఫారెస్టు అధికారులు
- వెనక్కు తగ్గని కర్ణాటకవాసులు

650 ఎకరాల అటవీ భూముల ఆక్రమణ

బషీరాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ భూముల్లో రెండు దశాబ్దాలకు పైగా కన్నడిగులు ఇక్కడి అటవీ ప్రాంతాన్ని ఆక్రమించుకొని యథేచ్ఛగా పంటలు సాగు చేసుకుంటున్నారు. ఏటా తాండూరు రేంజ్ అటవీశాఖ అధికారులు తూతూ మంత్రంగా హెచ్చరిస్తుండటంతో కన్నడిగులు కబ్జాలను వీడటంలేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. బషీరాబాద్ మండలంలోని మైల్వార్ రిజర్వ్ ఫారెస్టులోని ఇస్మాయిల్‌పూర్, నీళ్లపల్లి, జలాల్‌పూర్, మైల్వార్‌తండా గ్రామాల పరిధిలోని సర్వే నంబర్ 69, 35, 20, 218, 235లోని తెలంగాణ అటవీ భూముల్లోకి ఇప్పటికే చొచ్చుకొచ్చిన కన్నడిగులు ఈ ఏడాది కూడా అక్రమంగా పంటలు సాగు చేస్తున్నారు. కర్ణాటక ప్రాంత సమీప గ్రామాలైన కరోబార్‌తండా, గోప్యానాయక్‌తండా, బొందెంపల్లితండా, పలుగు కుచ్చ తండా, చెందిన రైతులు పలువురు తమ కబ్జాలో ఉన్న భూముల్లో పంటలు పండిస్తున్నారు.

కేసులు పెట్టినా ఆగని వైనం

ఏటా ఈ భూముల కబ్జాల పర్వాన్ని ఆపేందుకు ఆశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం, ఆ తర్వాత ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో కన్నడిగుల ఆక్రమణలు యథావిధిగా కొనసాగుతున్నాయనే చర్చలు వినిపిస్తున్నాయి. అక్కడి రైతులపై తెలంగాణ అటవీశాఖ అధికారులు కేసులు పెట్టిన లెక్క చేయకుండా కబ్జాలకు పాల్పడుతూ గొడవలకు దిగడం నిత్యకృత్యమైంది. రిజర్వు ఫారెస్టులోని అటవీ భూముల్లో కర్ణాటక సమీపంలోని తండా రైతులు కొందరు అటవీ భూముల్లో చెట్లను నరికి మరింత కబ్జాలకు పాల్పడ్డారని తెలంగాణ సరిహద్దు గ్రామాల రైతులు పలువురు మండిపడుతున్నారు. తెలంగాణలోని మైల్వార్ తండా సమీపంలో కూడా కబ్జాల పర్వం కొనసాగుతున్న అటవీశాఖ అధికారులు పట్టించుకోపోవడంతోనే పంటల సాగు ఆగడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వందల ఎకరాల్లో సాగు..

గతేడాది తాండూరు నియోజకవర్గ సరిహద్దు అటవీ భూముల కబ్జాలపై ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి రంగంలోకి దిగి ముఖ్యమంత్రి, మంత్రుల స్థాయిలో చర్చించి సర్వేకు చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అటవీశాఖ అధికారులు అప్పట్లో సర్వే బృందాలను ఏర్పాటు చేసి కర్ణాటక రైతులు తెలంగాణ అటవీ ప్రాంతంలో ఆక్రమించిన భూభాగాన్ని జీపీఎస్ సర్వేతో నిర్ధారించారు. ఏకంగా 650 ఎకరాలకు పైగా కర్ణాటక రైతులు తెలంగాణ అడవిలోకి చొచ్చుకొచ్చి కబ్జా చేసినట్లు రెవెన్యూ, ఫారెస్టు అధికారులు ప్రాథమిక సర్వేలో బట్టబయలైంది. ఆ తర్వాత రెండు రాష్ట్రాల సంయుక్త సర్వే జరగకపోవడంతో హద్దులు తేలకపోగా, భూ కబ్జాలు కూడా వీడలేదు. ఇరు రాష్ట్రాల అధికారులు సంయుక్త సర్వే చేస్తే తప్ప అటవీ భూముల సరిహద్దుల అంశం కొలిక్కి వచ్చేలా లేదు. అటవీ భూముల్లో కబ్జాల పర్వం ఆగేలా లేదని పలువురు చర్చించుకుంటున్నారు.



ఫ్లాగ్‌మార్చ్‌లో డీఎస్పీ శ్రీనివాస్, భద్రత బలగాలు

పరిగిలో భద్రతా బలగాల కవాతు

పరిగి, జూన్ 27(ఆంధ్రజ్యోతి): పరిగిలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు శుక్రవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాయి. రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పరిగి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కవాతు చేశారు. శాంతిభద్రతలో భాగంగానే బలగాలతో కవాతు నిర్వహించినట్లు డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ సంతోష్ పాల్గొన్నారు.

బయోసైన్స్ టీచర్ సస్పెన్షన్‌ను రద్దు చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం

వికారాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): యాలాల్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బయోసైన్స్ టీచర్ కాసింబి సస్పెన్షన్‌ను వెంటనే రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిలా అధ్యక్షుడు సీహెచ్.వెంకటరత్నం డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పొందుపర్చిన పదో తరగతి పాఠ్యాంశాన్ని బోధించడమే ఆమె చేసిన నేరమా? అని ప్రశ్నించారు. శిక్షణా శిబిరాల్లో కూడా ఇటువంటి ప్రాక్టికల్ ప్రదర్శనలు జరిగాయని గుర్తు చేశారు. టీచర్‌తో బలవంతంగా రాయించుకున్న వివరణపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులకు పాఠశాలల్లో రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, సస్పెన్షన్ రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శులు బాబురావు, పవన్ కుమార్, కృష్ణవేణి, బసప్ప, ముత్యప్ప, వినోద్ కుమార్, నర్స్య నాయక్ పాల్గొన్నారు.



సీవరేజ్ ప్లాంట్ స్థలంలో కంచె, బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

వెంకటాపూర్‌లో సీవరేజ్ ప్లాంట్

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ వెంకటాపూర్‌లో సీవరేజ్ ప్లాంట్(మురికి నీటి శుద్ధి కేంద్రం) ఏర్పాటుకు శుక్రవారం అధికారులు భూసేకరణ చేపట్టారు. కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 174లో ఆరెకరాల 20 గుంటల భూమిని రెవెన్యూ అధికారులు సీవరేజ్ ప్లాంట్ ఏర్పాటుకు హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులకు అప్పగించారు. ఈ మేరకు ఈ స్థలంలో కంచెవేసి బోర్డు ఏర్పాటు చేశారు. నారాయణరావు కాలువపై సీవరేజ్ ప్లాంట్ ఏర్పాటు చేసి 34.5 ఎంఎల్‌డీ(మిలియన్ లీటర్ పర్ డే) నీటిని శుద్ధి చేసి కుమ్మరి కుంట చెరువులోకి వదిలిపెట్టనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ సీజీఎం సుజాత, జీఎం వసంత, డీజీఎం అశోక్, ఏఈఈ శివ, ఆర్ఐ కావ్యారెడ్డి పాల్గొన్నారు.

మందులతో క్షయ నయం

చౌడాపూర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మందులతో క్షయ వ్యాధి నయం అవుతుందని టీబీ నివారణ జిల్లా అధికారి రవీందర్‌యాదవ్ అన్నారు. టీబీ ముక్తాభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చౌడాపూర్ మండల కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధిని ప్రారంభంలోనే గుర్తిస్తే మందులతో నయం చేయవచ్చన్నారు. 15 రోజులకుపైగా దగ్గు, ఛాతీలో నొప్పి, జ్వరం, బరువు తగ్గడం, ఆయాసం క్షయవ్యాధి లక్షణాలు అన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో పరీక్ష చేయించుకొని మందులు తీసుకోవాలన్నారు. వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా రూ.వెయ్యి అందిస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యులు కిరణ్‌కుమార్‌గౌడ్, సిబ్బంది విజయలక్ష్మి, యాదమ్మ, అంజునాయక్, గోపాల్, రాజునాయక్, ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి: కేఎస్ రత్నం

చేవెళ్ల, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ దేశాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. చేవెళ్ల బీజేపీ మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈర్లపల్లి గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం బీజేపీలో చేరారు. వారికి కేఎస్ రత్నం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ సమయంలో ప్రధాని మోదీ సత్తా ప్రపంచ దేశాలకు తెలిసిందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీజేపీలో చేరిన వారిలో మహేందర్‌రెడ్డి, బంటిగౌడ్, సతీష్, పాండు, నిఖిల్, శివకుమార్, అక్షయ్‌గౌడ్, వేణుగౌడ్, శివ, అక్షయ్‌గౌడ్, అఖిల్‌గౌడ్ ఉన్నారు.

'శానిటేషన్ మెటీరియల్ పేరుతో స్కామ్'

తాండూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీలో రూ. 50 లక్షలతో కొనుగోలు చేయనున్న శానిటేషన్ మెటీరియల్‌పై అధికారులు పూర్తి వివరాలను తేల్చకపోతే న్యాయ స్థానానికైన వెళ్తానని మాజీ కౌన్సిలర్ సంగీత ఠాకూర్ హెచ్చరించారు. దీనిపై వివరాలు కోరుతూ శుక్రవారం సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. శానిటరీ మెటీరియల్ పేరుతో స్కామ్ చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారని, రూ.200 నుంచి రూ.300 ఉండే చీరను అరింతలు పెంచి రూ.1,800తో కొనుగోలు చేస్తున్నట్లు తెలిసిందన్నారు. దీనిపై అధికార కాంగ్రెస్ మౌనం పాటిస్తున్నదని ఆరోపించారు. కొందరు అధికార పార్టీ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు ఈ స్కామ్‌లో ఉన్నట్లు ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఈ స్కామ్‌కు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

విద్యార్థులు దేశ సేవకు అంకితం కావాలి

- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మొయినాబాద్ రూరల్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విలువలతో కూడిన విద్యతోపాటు దేశ సేవాకు అంకితం కావాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్కేపల్లిలో స్వామినారాయణ్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఇన్వెస్టిచర్ పేరుతో రెండు రోజులపాటు జరిగే పరిచయ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు నిజాయతీగా, శరీరకంగా బలంగా, ఆరోగ్యకరంగా ఉండాలన్నారు. అంతరిక్ష పరిశోధనలలో వ్యోమగామి శుక్లా సేవల గురించి వివరించారు. అనంతరం స్వామిజీలు హరివల్లబ్ దాస్‌జీ, గుణప్రియ స్వామిజీ, సద్గురుజీ, సుఖ్‌వల్లభ్ స్వామిజీ ఆధ్యాత్మిక సందేశాన్నిచ్చారు. కార్యక్రమంలో డిగ్రీ హాస్టల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, మాజీ ఎమ్మెల్యే రత్నం, ప్రభాకర్‌రెడ్డి, ఓబీసీ జిల్లా కన్వీనర్ ఎల్లని వెంకటేశ్ గౌడ్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్, మున్సిపల్, రూరల్ పార్టీ అధ్యక్షులు మదాపురం శ్రీకాంత్, దారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు మల్లారి వైభవ్ రెడ్డి, షాబాద్ కిషన్, విజయ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

ఆగని అకృత్యాలు!

(ఐదో పేజీ తరువాయి)



ఆడపిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కొందరు అమ్మాయిలను మాయమాటలతో మభ్యపెట్టి సమయం చూసి లైంగిక దాడికి పాల్పడుతున్నారు. ఎక్కువ సంఘటనల్లో బయటి వ్యక్తుల కంటే తెలిసిన వారే ఉండటం ఆందోళన కలిగిస్తున్న విషయం. ఇన్ని దారుణాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. నిందితులపై కులం, మతం, రాజకీయాల ఆధారంగా కేసులు నమోదు చేస్తున్నారని, వారిని రక్షించేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో..

మహిళలు, యువతులు, వృద్ధులు, చిన్నపిల్లలపై లైంగిక దాడులు ఆగటం లేవు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రెండున్నరేళ్లలో 489 హత్యాచార కేసులు నమోదు కావడం గమనార్హం. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 221 కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత వికారాబాద్ జిల్లాలో 213 కేసులు నమోదయ్యాయి. 2023లో అత్యాచార కేసులు అత్యధికంగా నమోదయ్యాయి. ఈ సంవత్సరం జనవరి నుంచి జూన్ వరకు 55 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ 20వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 32 కేసులు నమోదు కాగా, వికారాబాద్ జిల్లాలో 19 అత్యాచార ఘటనలు నమోదయ్యాయి. మేడ్చల్ జిల్లాలో అత్యల్పంగా మూడు కేసులు నమోదయ్యాయి.

ఇటీవల వెలుగు చూసిన ఘటనలు

- ఈనెల 11న అర్ధరాత్రి యాచారం మండలంలోని మంతన్‌గౌరెల్లి గ్రామానికి చెందిన 90 ఏళ్ల వృద్ధురాలు తన ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తుండగా కొందరు దుండగులు ఆమెపై దారుణానికి పాల్పడ్డారు. దుండగుడు తలుపు విరగ్గొట్టి ఇంట్లోకి చొరబడి అఘాయిత్యం చేశాడు. ఆస్పత్రిలో చికిత్స పొందిన బాధితురాలు డిశ్చార్జి అయ్యింది. ఆమెను కుటుంబ సభ్యులు నగరంలోని ఓ వృద్ధాశ్రమంలో చేర్పించారు. దుండగుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.
- యాచారం మండలం నల్లవెల్లితండాకు చెందిన ఓ యాచకురాలు మాల్ గ్రామంలోని ఏటీఎం వద్ద నిద్రిస్తుండగా కొందరు దుండగుడు అత్యాచారం చేశారు. తీవ్ర అపస్మారక స్థితిలో ఉన్న వృద్ధురాలిని పెట్రో మొబైల్ పోలీసులు ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. సీసీ కెమెరాల ఆధారంగా మాడ్గుల మండలం అన్నెబోయినపల్లి గ్రామానికి చెందిన పోలే శ్రీశైలం(25)గా గుర్తించి అతన్ని పట్టుకొని రిమాండ్‌కు పంపారు. ఈ కేసులో ఓ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించి దుండగుడిని సకాలంలో అరెస్టు చేయలేకపోయారనే విమర్శలున్నాయి.
- హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మీర్‌ఖాన్‌పేటలో ఓ మహిళను అదే గ్రామానికి చెందిన దుబ్బాక కృష్ణ(42) చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి ఆమె శరీరంపై ఉన్న మంగళ సూత్రం, మెట్టెలు కాజేశాడు. దివ్యాంగురాలనే మానవత్వం కూడ చూపకుండా ఆమెపై హత్యాచారం చేయడం తీవ్ర కలకలం రేగింది. ఈ ఘటనలో పోలీసులు దుండగుడిని రిమాండ్‌కు పంపారు.
- శంషాబాద్ నుంచి మంచాల మండలంలోని సిరినేచరల్ వ్యాలీ రిసార్ట్స్‌లోకి పిల్లలు విహార యాత్రకు వచ్చారు. ఇందులో ఆరేళ్ల బాలిక ఒంటరిగా ఉండడం చూసిన వ్యాన్ డ్రైవర్ జోసెఫ్‌రెడ్డి బాత్‌రూంలోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఇంటికెళ్లిన ఆ చిన్నారి తీవ్ర జ్వరంతో వణికిపోయింది. అది గమనించిన తల్లిదండ్రులు ఆరా తీయగా జరిగిన దారుణం వెలుగులోకి వచ్చింది. ఘటనపై మంచాల పోలీసులకు వివరించారు. దాంతో పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దుండగుడిపై పోక్సోయాక్ట్ కింద కేసు నమోదు చేసి కటకటాలకు పంపారు.
- ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంగరకలాన్‌లో దుండగుడు చెల్లెలు వరస అని తెలిసినా బాలికను చెరిచాడు. కాగా ఈ కేసులో నిందితుడిని కొందరు రాజకీయ నాయకులు రిమాండ్‌కు పంపకుండా కాపాడుకోవడం విశేషం. అంటే నాయకులకు నిందితులపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది.
- యాచారం మండలంలోని గడ్డమల్లాయాగూడ గ్రామానికి చెందిన ఓ బాలిక ఒంటరిగా ఉండడం చూసిన యార మహేష్ అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. ఈ కేసులో న్యాయాధికారి నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు.

రేషన్ డీలర్ సస్పెండ్

ఆమనగల్లు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణానికి చెందిన రేషన్ డీలర్ గాజుల భార్గవిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి నుంచి ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉత్తర్వుల్లో పేర్కొన్న వివరాల మేరకు ఫిబ్రవరి 19న జిల్లా పౌరసరఫరాల శాఖ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం ఆమనగల్లు పట్టణంలోని భార్గవికి చెందిన రేషన్ షాపు నెం.1592001 తనిఖీ చేశారు. రేషన్ షాపు మూసి ఉండటంతో డీలర్‌కు ఫోన్ ద్వారా స్టాకు తనిఖీ నిర్వహించేందుకు రావాలని సూచించారు. కాగా డీలర్ భార్గవి హాజరు కాకపోవడం, ఆమె భర్త గాజుల రమేశ్ షాపు తాళాలు మర్చిపోయి వచ్చానని తెలిపి అక్కడి నుంచి జారుకున్నాడు. తనిఖీ సమయంలో రేషన్ షాపులో డీలర్ లేకపోవడం, తనిఖీకి సహకరించకపోవడం, ఆరోపణలకు సంబంధించి ఇచ్చిన నోటీసులకు వివరణ సమర్పించకపోవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రేషన్ డీలర్ గాజుల భార్గవిని సస్పెండ్ చేసినట్లు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బీకాం విద్యార్థినికి గోల్డ్ మెడల్



హర్షిత

షాద్‌నగర్ అర్బన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో బీకాం చదివిన ముడుంబాయి హర్షితకు పాలమూరు యూనివర్సిటీ గోల్డ్ మెడల్‌ను ప్రకటించిందని కళాశాల ప్రిన్సిపాల్ భవాని శంకర్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించడంతో గోల్డ్ మెడల్ వచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం హర్షితను ప్రిన్సిపాల్‌తోపాటు, అధ్యాపకులు అభినందించారు.

నిర్లక్ష్యం చేస్తే మిల్లర్లపై కఠిన చర్యలు

అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాలను నిర్లక్ష్యం చేసిన మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రైస్ మిల్లర్లతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రబీ 2024-25 సీజన్‌లో మొత్తం 98,220 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసి, దాదాపు రూ.217 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే బియ్యంగా మారుస్తూ, సీఎంఆర్ ధాన్యంగా ప్రభుత్వానికి సమర్పించాలని మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సీజన్‌లో 8,769 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యాన్ని కూడా రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్, సహాయ సరఫరా అధికారి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డుల బలోపేతానికి కృషి



దుకాణ సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తదితరులు

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, జూన్ 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మార్కెట్ యార్డుల బలోపేతం, ఆదాయం పెంపు, రైతులకు మద్దతు ధర కల్పన కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదుట రూ.65 లక్షలతో నిర్మించిన దుకాణ సముదాయాన్ని శుక్రవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాటగీతా నర్సింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆమనగల్లు మార్కెట్ యార్డులో రైతులకు మౌలిక వసతులు కల్పించి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీలో రూ.25 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, టీపీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న గంప వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు

ప్రొటోకాల్ పాటించలేదని నిరసన

ఆమనగల్లు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు మార్కెట్ యార్డులో దుకాణ సముదాయ ప్రారంభోత్సవానికి తనను ఆహ్వానించకుండా అవమానపర్చారని డీసీసీ డైరెక్టర్, ఆమనగల్లు పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్ ఆరోపించారు. ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో దుకాణ సముదాయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో తనను ఆహ్వానించకుండా అవమానపర్చారని ఆరోపిస్తూ మార్కెట్ యార్డులోని శిలాఫలకం ఎదుట బీఆర్ఎస్ నాయకులతో కలిసి గంప వెంకటేశ్ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులతో ఎన్నుకోబడిన తనను ఆహ్వానించకుండా దుకాణ సముదాయాన్ని ప్రారంభించడం, శిలాఫలకంలో తన పేరు లేకపోవడం సరైంది కాదన్నారు. దీనిపై మార్కెటింగ్ శాఖ అధికారులకు, జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మార్కెట్ చైర్మన్‌గా ఉన్న నాలాపూరం శ్రీనివాస్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ప్రొటోకాల్ పాటించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు డాక్టర్ పత్యానాయక్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రమేశ్‌నాయక్, వడ్డె వెంకటేశ్, సైదులుగౌడ్, సయ్యద్ ఖలీల్, శ్రీనునాయక్, గుత్తిబాలస్వామి, ఎనుముల రమేశ్, పరమేశ్, భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసుల కృష్ణయ్య, మహేశ్, గణేశ్, సతీశ్, కిరణ్ పాల్గొన్నారు.

అంతారం గుట్టకు ఎసరు!

- జరీనా క్రషర్ స్టోన్ యజమాని పన్నాగం
- ప్రభుత్వ భూమిలో రాళ్ల తొలగింపు
- పన్నులు చెల్లించకుండా పంచాయతీ ఆదాయానికి గండి
- చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్



ప్రభుత్వ భూమిలో రాళ్లను తొలగిస్తున్న జేసీబీ

తాండూరు రూరల్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): తాండూరు మండలం అంతారం గుట్టపై ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నంబర్-58లో ఓ వ్యాపారి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు పనులు చేపట్టాడు. సర్వే నంబర్-58 పక్కనే ఉన్న జరీనా క్రషర్ స్టోన్ యజమాని తన పక్కనే ఉన్న భూమిని కబ్జా చేసేందుకు పాల్పడుతున్నాడు. మూడు రోజులుగా క్రషర్ పక్కనే ప్రభుత్వ భూమిలో నాపరాతి గుండ్లు తొలగించి ఆక్రమణకు పాల్పడుతున్నాడు. కొన్ని రోజుల క్రితం ఈ భూమిలో ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు పొందలేదు. ఈ విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శాంతు, గ్రామ పెద్దలు కోస్గి ఆశన్న, జంగని మొగులప్పతోపాటు గ్రామస్తులు కొందరు కబ్జా చేస్తున్న ప్రభుత్వ భూమి వద్దకు చేరుకుని పరిశీలించారు. జరీనా స్టోన్ వ్యాపారి అక్రమాలకు పాల్పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పంచాయతీ అనుమతులు లేకుండానే జరీనా స్టోన్ క్రషర్ యజమాని లారీలో లోడ్ సామర్థ్యాలు గుర్తించే కాంటాను ఏర్పాటు చేశాడు. కొన్ని నెలల క్రితం తాండూరు రెవెన్యూ సర్వేయర్ మహేష్ ఆధ్వర్యంలో హద్దులు కూడా ఏర్పాటు చేశారు. అప్పటికే మూడున్నర ఎకరాలు కబ్జా చేసినట్లు రెవెన్యూ సర్వేయర్ వెల్లడించారు. ప్రభుత్వ భూమి కబ్జా చేసినా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోలేదు. జరీనా స్టోన్ ఏడాది నుంచి పన్నులు కట్టాల్సి ఉందని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ప్రభుత్వ భూమిలో 24 గంటలు పనులు కొనసాగిస్తూ ప్రభుత్వ భూమి కబ్జా చేస్తూ పంచాయతీ ఆదాయానికి గండికొడుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సీఎం ఇలాఖాలోనే బీసీలపై వివక్ష

- బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేశ్

వికారాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లా వికారాబాద్‌లో నాలుగు నియోజకవర్గాలకు గాను ఒక్క స్థానం కూడా బీసీలకు దక్కకపోవడం, బీసీలపై కొనసాగుతున్న వివక్షకు ప్రత్యేక సాక్ష్యమని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేశ్ ఆరోపించారు. శుక్రవారం వికారాబాద్‌లో బీసీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామ గ్రామాన బీసీ జెండా ఎగురవేస్తామన్నారు. ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్‌గా కమిటీలను ఏర్పాటు, జిల్లా వ్యాప్తంగా మండల వారీగా, ఎన్నికలు జరిగే ప్రతి చోట బీసీ ఐక్యవేదికలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పేర్కొన్న విధంగా బీసీలకకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద వెంకటస్వామి, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారి పద్మావతి, నాయకులు రవీందర్, యాదయ్యగౌడ్, పెళ్లి రాములు, లాలయ్య, శ్రీశైలం, జ్యోతి, అనంతం, ప్రభు, ఆనందం, నరేందర్, లక్ష్మణ్ బాబు, నర్సింహులు, రమేశ్ పాల్గొన్నారు.

LEASE / RENT

★ నియర్ సిద్ధార్థ కాలేజ్, శాంతినగర్, తాండూర్, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, కట్టబడి ఉన్నాయి. ఒక్కో ఫ్లోర్ 3250 స్క్వేర్ ఫీట్స్. మొత్తం రెండు ఫ్లోర్స్ కలిపి 6500 SFT కలదు. ఈ ఫ్లోర్స్‌కు మూడు వైపుల రోడ్డు కలదు. ఆసక్తి కలవారు ఈ నంబర్‌పై సంప్రదించగలరు. ఫోన్:9985866729 AJH-222801

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి


పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌ను సన్మానిస్తున్న లాల్‌కృష్ణ

పరిగి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని పరిగి మండలం జాఫర్‌పల్లికి వచ్చిన పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీధర్‌ను డీసీసీ ఉపాధ్యక్షుడు, బీసీ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎం.లాల్‌కృష్ణప్రసాద్ కలిసి విన్నవించారు. మొదటగా శ్రీధర్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు.

అవుటర్ సర్వీసు రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయించాలి


వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ఘట్‌కేసర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్‌లోని అవుటర్ సర్వీసురోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయించాలని యంనంపేట్ వాసులు ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతి అందజేశారు. మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం ఎంపీని కలిసి సమస్యను వివరించారు. అవుటర్ సర్వీసురోడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో భారీ వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుందన్నారు. దీంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కాశయ్య, పద్మారావు, చంద్రారెడ్డి, వీరారెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం

కీసర రూరల్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): నాగారం మున్సిపాలిటీ ఈస్ట్‌గాంధీనగర్‌లో మెట్టెల మమత, రాము దంపతులు పెయింటర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా శుక్రవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగి వారి వీరి ఇల్లు దగ్ధమైంది. దీంతో ఇంట్లోని వస్తువులు పూర్తిగా బూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ అక్కడికి చేరుకుని వారిని ఓదార్చారు. బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. విషయాన్ని కీసర తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు విన్నవించారు. వెంటనే రెవెన్యూ సిబ్బందిని పురమాయించి పంచనామా చేయించారు. వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా చూస్తానని తహసీల్దార్ తెలిపారు.

ముగిసిన అధ్యాపక శిక్షణ

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో మూడురోజులుగా కొనసాగిన అధ్యాపక శిక్షణ కార్యక్రమంలో శుక్రవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఈఎఫ్ఎల్‌యూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మీనా దేబాశిష్ మాట్లాడుతూ అధ్యాపకులు సృజనాత్మక బోధన పద్ధతులపై దృష్టిసారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వోడీల విజయ, వెంకట సుబ్బారావు, మాధవి కేసరి, నాగేంద్ర, పరిమళ కులకర్ణి, అనంతలక్ష్మి, మహిపతి శ్రీనివాసరావు, శ్రీధర్, సునీల్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి

● అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

కొడంగల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): దౌల్తాబాద్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ గోపాల్ అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గోపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. ఈ క్రమంలో గురువారం విధి నిర్వాహణలో ఉండగా మృతిచెందాడు. 2011 బ్యాచ్‌కు చెందిన గోపాల్ దామర్‌గిద్దలో కొంత కాలంగా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి కొడంగల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చాడు. స్వగ్రామం నర్సాపూర్‌లో శుక్రవారం కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో దౌల్తాబాద్, దుద్యాల ఎస్ఐలు రవిగౌడ్, యాదగిరి, పోలీసు సిబ్బంది, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. కానిస్టేబుల్ గోపాల్‌కు ముగ్గురు కూతుళ్లు, భార్య ఉన్నారు.

మట్టిని అక్రమంగా తరలిస్తే చర్యలు

కీసర, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మట్టిని తరలిస్తే చర్యలు తీసుకుంటామని కీసర తహసీల్దార్ అశోక్ అన్నారు. ఈమేరకు గురువారం రాత్రి అక్రమంగా మట్టిని తరలిస్తున్న నాలుగు లారీలను, ఒక హిటాచీని సీజ్ చేశారు. నాలుగు లారీలకు 40వేలు, హిటాచీకి 20వేల చొప్పున తహసీల్దార్ అశోక్ జరిమానా విధించారు. ఇకపై ఎవరైనా మండల పరిధిలో అక్రమంగా మట్టిని తరలిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. రూ.లక్ష వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

నేడు మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ రాజీనామా!

ధారూరు, జూన్27(ఆంధ్రజ్యోతి): ధారూరు మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పదవికి నేడు(శనివారం) రాజీనామా చేస్తున్నట్లు వైస్ చైర్మన్ లింగంపల్లి అశోక్ ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కార్యదర్శి సిద్దమ్మలకు తన రాజీనామాపత్రాన్ని అందజేయనున్నట్లు ఆయన చెప్పారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల రఘువీరారెడ్డికి సముచిత పదవి, పార్టీలో ప్రాధాన్యత ఇచ్చేంత వరకు తనకు పదవులు అవసరం లేదని ఆయన తెలిపారు. పదవి లేకున్నా సామాన్య కార్యకర్తగా పార్టీలో కొనసాగుతానని, స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్, రఘువీరారెడ్డిల నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు.

పరిగి తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

పరిగి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన తహసీల్దార్ ఆనంద్‌రావుపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో రెండవ రోజు శుక్రవారం పరిగి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్యలు మాట్లాడుతూ.. రంగంపల్లి గ్రామంలో సర్వేనంబరు 146లో 4.17 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, ఎకరా భూమి అక్రమంగా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సత్తయ్య, రఘురాం, రాజేందర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పదవి ఉన్నా లేకున్నా అభివృద్ధికి కృషి


సీసీరోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ రమాదేవి

ఘట్‌కేసర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పదవి ఉన్నా లేకున్నా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్‌లో శుక్రవారం రూ.20లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె కాలనీవాసులతో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల లింగస్వామి, ఓర్సు వెంకటేష్, ఎల్లప్ప, ప్రేమ్‌గౌడ్, సైదులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సొంతింటి కల సాకారం


మర్పల్లి: ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

మర్పల్లి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే పేదల సొంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీడీవో రాజమల్లయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్‌తో కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పరి నాగేశ్, గణేశ్, సర్వేశ్, వెంకటేశం, వినోద్ శర్మ, ఖయ్యూం, శివ, గోపాల్ పాల్గొన్నారు.

దోమ: ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో గ్యామా నాయక్ అన్నారు. గొన్యనాయక్ తండాలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోమటమ్మ, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మంజూర్ చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటయ్యగౌడ్, మహేశ్, కృష్ణ, వెంకటేశ్, తండావాసులు పాల్గొన్నారు.

బషీరాబాద్: పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనందున నాణ్యతతో నిర్మించుకోవాలని గ్రామ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తలారి సురేష్ అన్నారు. శుక్రవారం గ్రామంలో లబ్దిదారులకు మంజూరైన ఇళ్లకు హౌజింగ్ ఏఈ షేక్ హుస్సేన్ అన్సారితో ముగ్గులు వేయించి భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్.అంజిలప్ప, జి.మోహన్‌రెడ్డి, ఎన్.భూలక్ష్మి, మాల శిరీష కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దుద్యాల: మండలంలోని ఈర్లపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఆకారం వేణుగోపాల్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మెరుగు వెంకటయ్య, రాహుల్, హౌసింగ్ ఏఈ వరుణ్, పంచాయతీ కార్యదర్శి కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

పరిగి: మున్సిపాలిటీ పరిధిలోని రుకుంపల్లి, బీసీ కాలనీ, 15వ వార్డుల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు డీసీసీ ప్రధానకార్యదర్శి కె.హన్మంత్‌ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణలు శుక్రవారం ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.చిన్ననర్సింహులు, శ్రీనివాస్, చంద్రయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు సర్వే చేశారని లోకాయుక్తకు ఫిర్యాదు

● తూతూమంత్రంగా సర్వే చేశారని ఆరోపణ


మల్కాపూర్ సర్వేనంబర్ 75లో సర్వే చేస్తున్న అధికారులు

తాండూరు రూరల్, జూన్ 27, (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్కాపూర్ గ్రామంలోని సర్వేనంబర్-75లో అధికారులు తప్పుడు సర్వే నిర్వహించారని బాధిత రైతు ఆరోపించాడు. వివరాల్లోకి వెళ్తే.. సర్వేనెంబర్-75లో ప్రభుత్వ భూమిని కొన్నేళ్ల కిందట పేదల జీవనోపాధి కోసం అప్పటి ప్రభుత్వం ఈ భూమిలో అసైన్డ్ పట్టాలు పంపిణీ చేసింది. అయితే కొందరు రైతులు నాపరాతి గనులు తవ్వకాల కోసం ప్రభుత్వ భూమిని విక్రయించుకున్నారు. సర్వేనంబర్ 75లో తన భూమిలోకి పక్కపొలం కొనుగోలు చేసిన నాపరాతి వ్యాపారి చొచ్చుకుని వచ్చారని గ్రామానికి చెందిన రైతు కొత్తూరు శాంత్‌కుమార్ మైన్స్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. అయితే మైన్స్, రెవెన్యూ అధికారులు తప్పుడు సర్వేచేశారని, తన భూమి ఆక్రమణకు గురైందని బాధితుడు శాంత్‌కుమార్ లోకాయుక్తను ఆశ్రయించి మైన్స్ ఏడీ సత్యనారాయణపై ఫిర్యాదులు చేశారు. ఇందుకు స్పందించిన లోకాయుక్త జిల్లా సర్వేయర్ ఆధ్వర్యంలో మైన్స్ టీపీ నాగమణి, స్థానిక సర్వేయర్ మహేష్, జిల్లా సర్వేయర్ శివకుమార్ శుక్రవారం సర్వే నిర్వహించారు. మరోసారి అధికారులు సర్వేనెంబర్-75లో ఫిర్యాదు దారుడికి గానీ, పక్క రైతులకు ఎవరికీ సమాచారం ఇవ్వకుండా, నోటీసులు ఇవ్వకుండా సర్వే రావడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లోకాయుక్త ఫిర్యాదుపై రీసర్వేకు వచ్చే అధికారులు ముందుగా రైతులకు ఎందుకు నోటీసులు ఇవ్వలేదని బాధితుడు శాంత్‌కుమార్ ఆందోళన వ్యక్తంచేశారు. అధికారులు కుమ్మక్కై తూతూమంత్రంగా సర్వేచేసి వెళ్లిపోయారని ఆరోపించారు.

వ్యాధుల కాలం భద్రం!

(ఐదో పేజీ తరువాయి)

అల్బోపిక్టస్ దోమ వల్ల చికున్‌గున్యా వ్యాప్తి చెందుతుంది. వానాకాలంలో పరిసరాల్లో నీటి నిల్వలు సహజంగానే ఉంటాయి. ఆ మురికి నీటిలో చోట్ల వృద్ధి చెందే దోమలు కుట్టడం వల్ల మలేరియా వ్యాపిస్తుంది. కలుషిత ఆహారం, నీటి కారణంగా డయేరియా తదితర రకాల వ్యాధులు సోకుతాయి. వాటిలో అత్యంత ప్రధానమైనవి టైఫాయిడ్, అతిసారం. ఈ వ్యాధులు ఒక్కోసారి ప్రాణాపాయ స్థితికి తీసుకొస్తాయి. మరోవైపు అపరిశుభ్రమైన ఆహారం, బయట పదార్థాలు తినడం వలన కడుపులో ఇన్‌ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉంది. వైరల్ జ్వరాలు ఏడాది పొడవునా వ్యాపించినా వర్షాకాలంలో ఎక్కువగా కనిపిస్తోంది. వాతావరణంలో మార్పులు, ఉష్ణోగ్రతలో హెచ్చుతగ్గుల కారణంగా ఇన్‌ఫ్లూయెంజా సోకే ప్రమాదం ఉంది. వృద్ధులు, అస్తమా బాధితులు, పిల్లల్లో ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తుతున్నాయి. అసాధారణమైన బ్యాక్టీరియా కారణంగా లెప్టోస్పిరోసిస్ వ్యాధి సంక్రమిస్తుంది. ఇది జంతువుల నుంచి మానవులకు సోకుతుంది.

రోగాల లక్షణాలు ఇలా..

వర్షాకాలంలో ప్రధానంగా డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, ఉదర ఇన్‌ఫెక్షన్లు, లెప్టోస్పిరోసిస్, కలరా, టైఫాయిడ్, వైరల్ జ్వరం, అతిసారం, ఇన్‌ఫ్లూయెంజా వంటి జబ్బులు సోకుతాయి. వీటివల్ల దీర్ఘకాలిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, ప్లేట్లెట్స్ తగడం, సున్నితత్వం, వాపులు, అలసట, చలి, కీళ్ల నొప్పులు, చెమటలు పట్టడం, తీవ్రమైన రక్తహీనత, అల్ప రక్తపోటు, కండరాల తిమ్మిరి, దాహం, చర్మం పాలిపోవటం, హృదయ స్పందన రేటు పెరుగుదల, బలహీనత, వాంతులు, మలబద్ధకం, ఫారింక్స్ వాపు, వికారం, మలంలో రక్తం, ముక్కు దిబ్బడ, గొంతు మంట, నిరంతర దగ్గు, కళ్లు ఎరుపు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

విజయమే లక్ష్యంగా పనిచేద్దాం


మాట్లాడుతున్న గోపాల్

వికారాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేద్దామని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ అన్నారు. ధన్నారంలో శుక్రవారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతంలో భాగంగా వార్డు కమిటీలు, అనుబంధ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ అనంత్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, నాయకులు మంచన్‌పల్లి సురేష్, మల్లికార్జున్, ముర్తుజ్, రాములు, ఖాజా, వెంకటయ్య, పాండు, సమీర్ పాల్గొన్నారు.

కార్మికుల ముందస్తు అరెస్టు


పంచాయతీ కార్మికులను అరెస్టు చేసిన పోలీసులు

దోమ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): రాజ్‌భవన్ ముట్టడికి పిలుపునివ్వడంతో శుక్రవారం దోమ మండలంలో పంచాయతీ కార్మికులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న తమను ప్రభుత్వం పోలీసులతో అరెస్టు చేయించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

వాగులో వ్యర్థాలను వదులుతున్న వాహనం సీజ్


వాగులో వ్యర్థాలు వదులుతున్న వాహనాన్ని పట్టుకున్న పూడూరు గ్రామస్తులు

మేడ్చల్ టౌన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): వాగులో వ్యర్థాలను వదిలి చేపల మృత్యువాతకు కారణమవుతున్న ఓ వాహనాన్ని పూడూరు గ్రామస్థులు పట్టుకుని అధికారులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని పూడూరు గ్రామశివారులో శామీర్‌పేటపెద్ద చెరువు వాగు పరిసరాల్లో శుక్రవారం సెప్టిక్ ట్యాంకు వ్యర్థజలాలను ఖాళీచేస్తుండగా గ్రామస్తులు పట్టుకున్నారు. అనంతరం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు, పోలీసులకు, మున్సిపల్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అధికారులు వాగు వద్దకు చేరుకుని వాహనాన్ని స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు. వాహనాన్ని సీజ్‌చేసి సదరు వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులతో డిమాండ్ చేశారు.

మేడ్చల్ కమిషనర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

మేడ్చల్ టౌన్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చంద్ర ప్రకాష్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మర్యాదపూరకంగా కలిశారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని నాయకులు కమిషనర్‌తో కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిస్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, నాయకులు సందీప్ గౌడ్ , రవికుమార్, మండల ఈశ్వరయ్య, నాగరాజు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజేశ్

ఘట్‌కేసర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా పంజాల రాజేశ్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. సచివాలయ ఉద్యోగిగా పని చేసిన రాజేశ్ పదోన్నతిపై ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా నియమితులయ్యారు. నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజేశ్‌ను ఆయా పార్టీల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షిప్తంగా..

తడి,పొడి చెత్తపై అవగాహన

మేడ్చల్ టౌన్: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం మేడ్చల్ మున్సిపల్ అధికారులు పట్టణంలోని పలు వార్డుల్లో తడి,పొడి చెత్తపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో మెరుగైన వైద్యసేవలు

మేడ్చల్ టౌన్: సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్ అన్నారు. తన నివాసంలో శుక్రవారం డబిల్‌పూర్ గ్రామానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు.

తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

బషీరాబాద్: గ్రామాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని బషీరాబాద్ ఎంపీడీవో విజయ్‌కుమార్, నవాల్గ పీహెచ్‌సీ వైద్యులు గోపాల్ సూచించారు. ఎంపీడీవో కార్యాలయం సమావేశ హాల్‌లో శుక్రవారం కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా పైపు లీకేజీలను ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడికి సన్మానం

శామీర్‌పేట: అలియాబాద్ గ్రామానికి చెందిన గట్టు హరిశంకర్‌ను శుక్రవారం ఉమ్మడి శామీర్‌పేట మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం హరిశంకర్‌ను అలియాబాద్‌కు చెందిన మాజీ వైస్ ఎంపీపీ వంగరి హృదయ్‌కుమార్ బీజేపీ జిల్లా మెడికల్‌సెల్ కన్వీనర్ మంచినీళ్ళ లక్ష్మణ్, బీజేపీ సీనియర్ నాయకులు రమేశ్, సంజీవ, మేడబోయిన యాదగిరి, నాయకులు సన్మానించారు.

అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

మోమిన్‌పేట: పచ్చిరొట్ట విత్తనాలు పొందేందుకు రెండురోజులు గడువుఉందని మోమిన్‌పేట్ మండల వ్యవసాయ అధికారి జయశంకర్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలోని డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రంలో 40 కేజీల బస్తా పచ్చి రొట్ట విత్తనాలు 50 శాతం సబ్సిడీపై రూ.2510కి అందించడం జరుగుతుందని తెలిపారు.

సాయిచంద్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి

కులకచర్ల: తెలంగాణ రాష్ట్ర పోరాట యోధుడు, కవి, రచయిత సాయిచంద్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలని దళిత సంఘాల జిల్లా కన్వీనర్ అశోక్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని అమరచింతలో ఆదివారం(రేపు) సాయంత్రం 4గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మొహర్రం ఉత్సవాలు ప్రారంభం

దుద్యాల: గ్రామాల్లో మొహర్రం ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. గ్రామాల్లోని చావిడిల్లో పీర్లను ప్రతిష్ఠించారు. తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి.

తాగునీటి సమస్యకు పరిష్కారం

దుద్యాల: ఆలేడ్ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారమైంది. మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్పందించిన అధికారులు బోరును మంజూర్ చేయడంతో శుక్రవారం నీరు పుష్కలంగా వచ్చాయి. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

కొడంగల్: తెలంగాణ బంజార ఎంప్లాయీస్ సేవా సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్‌ను సన్మానించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం శాలువా, పూలమాలలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బంజార నాయకులు శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

పరిగి: స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాలకిష్టారెడ్డి అన్నారు. కేంద్రంలో బీజేపీప్రభుత్వం 11ఏళ్లుగా పూర్తి చేసిన సందర్భంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నస్కల్‌లో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.

నేరాల కట్టడికి సీసీ కెమెరాలు దోహదం

కులకచర్ల: నేరాల కట్టడికి సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని ఎస్ఐ రమేశ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో గ్రామస్థులు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులతో శుక్రవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్యగౌడ్, మాజీ సర్పంచ్‌లు సౌమ్యరెడ్డి, వెంకటయ్యగౌడ్, పోలీసు సిబ్బంది శంకరయ్య, ఖాజ పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలి

పరిగి: మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని పరిగి ఎస్బీఐ ఏడీబీ శాఖ మేనేజర్ రోహిణి అన్నారు. పరిగిలోని సత్యసాయిసేవా సమితి ఆధ్వర్యంలో 90 రోజులుగా టైలరింగ్‌పై శిక్షణ పొందిన మహిళలకు శుక్రవారం టైలరింగ్ కిట్లు, ధృవీకరణపత్రాలు, సాయిరాం ఫొటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరవింద్‌రావు, సాయిసేవా సమితి కన్వీనర్ అనంత్‌రావు పాల్గొన్నారు.

రుణమాఫీ జాబితా ప్రదర్శన

దోమ: మండలంలోని దిర్సంపల్లిలో ఏఈవో చెన్నయ్య ఆధ్వర్యంలో రూ.2లక్షల రుణమాఫీ జాబితాను గ్రామపంచాయతీలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజేశ్, మాజీ ఎంపీటీసీ సత్యగౌడ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బందెయ్య, రైతులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

తొమ్మిదో తరగతి విద్యార్థి అదృశ్యం


దినేష్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తండ్రి మందలించాడని ఓ విద్యార్థి ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఈ ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ పందిరి పరశురాం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్‌కు చెందిన వాగేటి మల్లారెడ్డి కుమారుడు వాగేటి దినేష్‌రెడ్డి(14) ఓ ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 25న తండ్రి దినేష్‌రెడ్డిని బాగా చదువుకోమని మందలించి రోజూవారి పనికి వెళ్లాడు. బాలుడు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకువెళ్లి సాయంత్రం అయినా తిరిగిరాలేదు. దీంతో కుటుంబసభ్యులు తెలిసిన వారిని, బంధువులను విచారించినా, పరిసరాల్లో వెతికినా అచూకీ లభ్యంకాలేదు. దీంతో బాలుడి తండ్రి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదెలు మృత్యువాత

కీసర, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో గేదెలు మృత్యువాతపడిన ఘటన శుక్రవారం కీసరలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కీసర శివాజీనగర్ కాలనీకి చెందిన పాడిరైతు రాజు కీసర నుంచి కీసరగుట్టకు వెళ్లే దారిలో గేదెలను మేత మేపుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌తీగలు తగిలి రెండు గేదెలు మృత్యువాతపడ్డాయి. దీనికి కారణం సంబంధిత అధికారులేనని రాజు ఆరోపించాడు. మృత్యువాతపడిన గేదెల విలువ రూ.1.80లక్షలు ఉంటుందని తెలిపాడు. ప్రభుత్వం పరిహారం అందించాలని ఆదుకోవాలని వేడుకున్నాడు.

బురుగుపల్లిలో ఆవు..

మోమిన్‌పేట్: విద్యుదాఘాతంతో ఆవు మృత్యువాతపడిన ఘటన మండలంలోని బురుగుపల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మేకల రాజరత్నం రోజూ మాదిరిగా వ్యవసాయ పొలం వద్ద ఆవులను మేపుతున్నాడు. ఇంటికి వచ్చే క్రమంలో పొలంలో ఉన్న విద్యుత్ స్తంభానికి సపోర్టుగా ఉన్న విద్యుత్‌తీగలకు ఆవు తగిలి అక్కడికక్కడే మృత్యువాతపడింది. ఇందుకు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని బాధితుడు ఆరోపించాడు. మృత్యువాతపడిన ఆవు విలువ రూ.60వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబసభ్యులు కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకుని వ్యక్తిని అరెస్టు చేసినట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు. సీఐ రాజువర్మ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి-భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం బద్దు తండాకు చెందిన గుగులోతు శ్రీను(30) పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ పరిసరాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి యాదాద్రి-భువనగిరి జిల్లాలోని ఇటుకబట్టీల్లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. శుక్రవారం అన్నోజిగూడలో రేషన్‌బియ్యం తరలిస్తుండగా పోలీసులు అరెస్టుచేసి అతడి వద్ద నుంచి నాలుగున్నర టన్నుల రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

బంట్వారం జూన్ 27 (ఆంధ్ర జ్యోతి): బంట్వారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మంగ్రాస్‌పల్లి గ్రామానికి చెందిన చిట్టెంపల్లి విష్ణు సెల్‌ఫోన్ పోగొట్టుకుని పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అప్పగించినట్లు బంట్వారం ఎస్ఐ విమల తెలిపారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న వైద్యాధికారి హేమంత్

బొంరాస్‌పేట్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి హేమంత్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో గ్రామాల్లో పారిశుధ్యం పట్ల చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి క్లోరినేషన్ ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈవో హరిలాల్, ఆర్ఐ శిరీష, ఎంపీవో రవికుమార్, ఏపీయం సాయన్న పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం


మొక్కలు నాటుతున్న ఎంపీడీవో ఉషశ్రీ, సిబ్బంది

కొడంగల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దామని ఎంపీడీవో ఉషశ్రీ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శుక్రవారం పరిశుభ్రత పచ్చదనంలో భాగంగా సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ప్రతీఒక్కరు మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో జైపాల్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి, సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

బొంరాస్‌పేట్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని వడిచర్ల నుంచి ఎన్కేపల్లి వరకు రూ.5 కోట్ల 79 లక్షలతో బీటీ రోడ్డు పనులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.

షార్ట్ ఫిలిం షూటింగ్ సందడి


క్లాప్‌కొట్టి షూటింగ్‌ను ప్రారంభిస్తున్న డీఎస్పీ

తాండూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శుక్రవారం షార్ట్‌ఫిలిం షూటింగ్ సందడి నెలకొంది. పాతకుంట సమీపంలోని కట్టమైసమ్మ ఆలయ ప్రాంగణంలో 'ఇన్‌స్టా' షార్ట్‌ఫిలిం షూటింగ్‌ను డీఎస్పీ బాలకృష్ణారెడ్డి క్లాప్‌కొట్టి ప్రారంభించారు. అదేవిధంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్‌నాయక్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తాండూరుకు చెందిన డ్యాన్స్ మాస్టర్ అశోక్ దర్శకత్వంలో శ్రీదత్త సాయిప్రొడక్షన్ ఆధ్వర్యంలో ఈ షార్ట్‌ఫిలింను రూపొందిస్తున్నారు. రచయితలుగా అనిల్, భరత్, నటీనటులుగా బాలయ్య, వెన్నెల, వైష్ణవి, సరిత పవార్, విక్రమ్, సుదీత, సునిత, జీ తెలుగు హైమావతి, సాయి స్పందన, విఠల్ నటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, అంజిలప్ప, ఆలయ ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, కోశాధికారి అంజిలయ్య పాల్గొన్నారు.